జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 1, ఏప్రిల్, 2026 | 11 పేజీలు

# ఇటుక బట్టీల్లో 'మగ్గుతున్న' బాల్యం..

-అక్షరానికి ఆమడ దూరంలో కూలీల బిడ్డలు
- పేరుకే పొజిషన్ స్కూల్స్
- టీచర్ అవతారం ఎత్తుతున్న ట్రాక్టర్ డ్రైవర్లు
- అక్షరాస్యతపై తీవ్ర ప్రభావం

2లో..




మల్యాల,ఏప్రిల్ 31, ప్రజాజ్యోతి:
రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు పొట్ట చేతబట్టుకుని వలస వచ్చిన వేలాది కుటుంబాలు ఆ కుటుంబాల్లోని చిన్నారుల భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకమవుతోంది. ఆటపాటలతో గడపాల్సిన వయసులో, అక్షరాలు దిద్దాల్సిన చేతులతో ఇటుకలు మోస్తూ వారి బాల్యం బుగ్గిపాలవుతోంది. ఇటుక బట్టీల వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక పాఠశాలలు కేవలం కాగితాలకే పరిమితమవ్వగా, అక్కడ విద్యాబోధన




## ప్రజా పాలన ప్రతిబింబించేలా..

# గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి

-జూన్ 2 నుంచి ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు

- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన

- డిప్యూటీ సీఎం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి -31(ప్రజాజ్యోతి)
రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభ, వార్డు సభలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు పై సీఎస్ కే. రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభ, వార్డు సభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, ప్రభుత్వ ఉద్దేశం ప్రజలకు వివరించడంలో ఎటువంటి లోపాలు ఉండవద్దని అన్నారు. గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ మంత్రి వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు.

2లో..

# ప్రజల మనిషి సేవే లక్ష్యం..



- కోరుట్లలో సేవతో ప్రత్యేక గుర్తింపు పొందిన ఎం.ఏ. నయీం
- 24 గంటలు ప్రజల మధ్యే నాయకత్వం

2లో..

కోరుట్ల మార్చి 31 ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ప్రజలతో కలిసి నడుస్తూ, వారి సమస్యల పరిష్కారమే తన జీవిత లక్ష్యంగా చేసుకున్న నాయకుడు ఎం.ఏ. నయీం. రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి,పోతుంటాయి... కానీ ప్రజల కోసం చేసే సేవే శాశ్వతమని నమ్మే ఆయన, పదవి ఉన్నా లేకున్నా ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు.

## నగర పారిశుధ్య మెరుగుదలపై ప్రత్యేక దృష్టి

# డివిజన్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- రూ. 312.42 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం
- ,కుక్కల నియంత్రణ చర్యలు
- నగర మేయర్ కొలగాని శ్రీనివాస్
- జీరో అవర్‌లో సమస్యల వెల్లువ
- ప్రశాంతంగా నగరపాలక సంస్థ బడ్జెట్ సమావేశం



కరీంనగర్ బ్యూరో,మార్చి 31 (ప్రజాజ్యోతి )



2లో..

కరీంనగర్ నగరపాలక సంస్థ 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్, సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సమక్షంలో కార్యక్రమం జరిగింది. ఉదయం తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమైన సమావేశం జాతీయ గీతంతో ముగిసింది.2026--27 సంవత్సరానికి రూ. 312.42 కోట్ల బడ్జెట్‌ను, 11 ఎజెండా అంశాలను పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. బడ్జెట్‌లో ఉద్యోగుల జీతాలు, పారిశుధ్య నిర్వహణ, రుణాల చెల్లింపులు, వనమహోత్సవం వంటి అంశాలకు నిధులు కేటాయించారు. అలాగే సంస్థ నిధుల్లో మూడో వంతు విలీన గ్రామాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాలు, మైనారిటీ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించారు.
జీరో అవర్‌లో సభ్యులు తమ తమ డివిజన్లలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, లీకేజీలు, రోడ్లు, డ్రైనేజీలు, ఆస్తి పన్నులు, వీధి దీపాలు, పార్కుల నిర్వహణ, ఎంక్రోజ్‌మెంట్లు, వీధి కుక్కల సమస్యలు తదితర అంశాలను ప్రస్తావించారు. అధికారుల పనితీరుపై కొంత అసంతృప్తి వ్యక్తమైంది.
సమస్యల పరిష్కారానికి దశలవారీ చర్యలు
సభలో లేవనెత్తిన ప్రతి సమస్యను దశల వారీగా పరిష్కరిస్తామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. నగరాన్ని స్మార్ట్, క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా అభివృద్ధి చేయడమే

# ప్రజా పాలన ప్రతిబింబించేలా.. గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి

గ్రామ సభ ముఖ్యమంత్రి సందేశంతో ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం పథకాల లబ్ధిదారుల పేర్లను గ్రామంలో చదివి వినిపించాలని తెలిపారు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల లబ్ధిదారుల వారు పొందుతున్న లబ్ధి గురించి మాట్లాడించాలని ఆదేశించారు.

జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం , ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమం తో పాటు పాలు లేదా రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే పాజిటివ్ ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని సూచించారు.

సాంస్కృతిక శాఖ ద్వారా అందుబాటులో ఉన్న కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు.

గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

సీఎస్ కే.రామ కృష్ణ రావు మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్య నిర్వహణ ప్రోగ్రాం కు మంచి స్పందన వచ్చిందని, అదే స్పూర్తితో ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.

ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలన్నారు.

గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని సూచించారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రజలకు వివరించాలని అన్నారు.

గ్రామ సభలో నూతన సాగు పద్ధతులు, పంట మార్పిడి విధానం, యూరియా వాడకం తగ్గించడం, ఆర్గానిక్ ఫార్మింగ్ వంటి పలు అంశాల పై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

గ్రామ సభ తరహాలో మున్సిపాలిటీలలో వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎస్ సూచించారు. వార్డు సభలను పూర్తిస్థాయిలో రికార్డు చేసే ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు.

ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించాలని సిఎస్ అధికారులకు సూచించారు.

పకడ్బందీగా అమలు చేయాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో సభలు నిర్వహించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. అన్ని చోట్లా పకడ్బందీ ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, లబ్దిదారులు హాజరు అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పథకాల వివరాలు చేరవేయాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఉద్దీన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా వైద్యాధికారి రజిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి సేవే లక్ష్యం..

**– ప్రజల కోసం జీవించే నాయకత్వం**

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో చాలా మంది నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల మధ్య కనిపిస్తుంటే, ఎం.ఏ. నయీం మాత్రం ప్రతి రోజూ ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకుంటారు. చిన్న సమస్యైనా పెద్ద సమస్యైనా తక్షణమే స్పందించి పరిష్కార మార్గాలు చూపడం ఆయన ప్రత్యేకతగా మారింది.

– స్థానికులు చెబుతున్న మాట ఒకటే నయీం ఉన్నారు అంటే సమస్యకు పరిష్కారం ఖాయం

**– పదవికి అతీతంగా సేవా ప్రస్థానం**

19వ వార్డు మాజీ కౌన్సిలర్గా పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ, ప్రస్తుతం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్గా ఉన్నా... తన సేవలను ఎప్పుడూ పదవికి పరిమితం చేయలేదు.తన సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు,పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం,అత్యవసర సమయాల్లో వైద్య సహాయంప్రజా సమస్యలపై అధికారులతో సమన్వయంఈ విధంగా అనేక కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారు.

**– చారిత్రక రికార్డుల శోధన -- ప్రజలకు న్యాయం**

భూమి, ఆస్తి సమస్యలు ప్రజలకు పెద్ద తలనొప్పిగా మారుతున్న ఈ కాలంలో, ఎం.ఏ. నయీం గారు ప్రత్యేకంగా 2002 నాటి మ్యాపింగ్ రికార్డులను స్వయంగా వెలికితీసి ప్రజలకు అందించడం విశేషం.ఇది సాధారణ రాజకీయ నాయకుడు చేసే పని కాదు ప్రజల కోసం



నిజంగా కష్టపడే నాయకుడి లక్షణం.

**– 24 గంటలూ ప్రజల సేవలోనే**

రాత్రి అయినా, పగలు అయినా... ఎప్పుడైనా ఫోన్ చేస్తే స్పందించే నాయకుడిగా ఎం.ఏ. నయీం పేరు పొందారు.అత్యవసర సమయంలో వెంటనే స్పందనఆసుపత్రి అవసరాల్లో సహాయం, ప్రజా సమస్యలపై తక్షణ చర్య ఇలా ఆయన సేవలు నిరంతరం కొనసాగుతున్నాయి.

**– కోరుట్ల అభివృద్ధికి కట్టుబాటు**

కౌన్సిలర్గా ఉన్న అనుభవంతో పాటు, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్గా కోరుట్ల పట్టణ అభివృద్ధికి ఆయన కృషి మరింత విస్తరించింది. రోడ్ల అభివృద్ధి

,డ్రైనేజ్ సమస్యల పరిష్కారం

,వీధి దీపాల ఏర్పాటు,

ప్రజా సదుపాయాల మెరుగుదల ఈ అంశాల్లో ఆయన పాత్ర కీలకంగా నిలిచింది.

**– సామాన్యుడి గొంతుకగా నిలిచిన నాయకుడు**

ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం మాత్రమే కాకుండా, పరిష్కారం వచ్చే వరకు పోరాటం చేసే నాయకుడు ఎం.ఏ. నయీం.

అన్యాయం ఎక్కడ జరిగినా, ఆయన స్పందన అక్కడే ఉంటుంది.అందుకే ప్రజలు ఆయనను మనోడు అని భావిస్తున్నారు.



**– మత, సామాజిక సమానత్వానికి కట్టుబాటు**

ప్రజల మధ్య ఏ విభేదాలు లేకుండా, అందరినీ సమానంగా చూడడం ఆయన నాయకత్వంలో ప్రత్యేక లక్షణం. మతం, కులం అనే తేడా లేకుండా అందరికీ సహాయం చేస్తూ సామాజిక సమతుల్యతకు కృషి చేస్తున్నారు.

**– సేవే నా జీవితాశయం నయీం**

పదవి అనేది బాధ్యత మాత్రమే... కానీ సేవ అనేది నా జీవితం అని నమ్మే ఎం.ఏ. నయీం, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తన ప్రధాన ధ్యేయమని చెబుతున్నారు.ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన నాయకుడు

ఇప్పటికే కోరుట్ల పట్టణంలో ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ఎం.ఏ. నయీం, భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో ప్రజా సేవ చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

**– స్థానిక ప్రజల మాటల్లో చెప్పాలంటే**

పదవి కోసం కాదు ప్రజల కోసం పనిచేసే నాయకుడు అందుబాటులో ఉండే నాయకుడు,సమస్యల పరిష్కారానికి చిరునామా ప్రజల కోసం ప్రజల మధ్య ఎల్లప్పుడూ సేవలో ఉంటూ, నిజమైన ప్రజా నాయకత్వానికి నిదర్శనంగా నిలుస్తున్న ఎం.ఏ. నయీం సేవలు ఇలాగే కొనసాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## నగర పారిశుద్ధ్య మెరుగుదలపై ప్రత్యేక దృష్టి

# డివిజన్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

మొదటి పేజీ తరువాయి

లక్ష్యమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో కేంద్ర, రాష్ట్ర నిధులను సమీకరించి అభివృద్ధి చేపడతామని తెలిపారు.ప్రతి డివిజన్కు రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 6.60 కోట్ల అభివృద్ధి పనులకు కేటాయించారు. పారిశుధ్య నిర్వహణ కోసం ప్రతి డివిజన్కు ఒక ఆటో రిక్షా ఏర్పాటు చేయనున్నారు. వేసవి నీటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని సమ్మర్ యాక్షన్ ప్లాన్కు ఆమోదం తెలిపారు.వీధి దీపాల కోసం 900 లైట్ల టెండర్లు పిలిచినట్లు, ఇప్పటికే 200 లైట్లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. వీధి కుక్కల నియంత్రణకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ సెంటర్ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు.

ఆదాయం పెంపు, ప్లాస్టిక్ నియంత్రణపై దృష్టి

ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, నగర పారిశుధ్య మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ఆదాయాన్ని పెంచేందుకు పన్నుల వసూళ్లలో రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల్లో 'మగ్గుతున్న' బాల్యం..

అస్తవ్యస్తంగా మారింది.

**– పేరుకే 'సీజనల్' స్కూల్స్... వసతులు సున్నా!**

వలస కార్మికుల పిల్లల కోసం ప్రభుత్వం 'సీజనల్ హాస్టల్స్' లేదా తాత్కాలిక పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. అనేక చోట్ల అసలు పాఠశాలలే లేవు, ఉన్నచోట కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చోవడానికి బెంచీలు కూడా లేవు. ఎండలో, ధూళి మధ్య పిల్లలు మగ్గిపోతున్నారు. కేవలం గణాంకాల కోసమే ఈ పాఠశాలలు నడుస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మల్యాల మండలంలో దాదాపుగా 10 ఇటుక బట్టీలు ఉన్న అందులో పొజిషన్ స్కూల్స్ 6 మాత్రమే ఉండటం ఫ్లెక్సీలను చూసి అధికారులు సంతృప్తి చెందడం జరుగుతూ వస్తుంది.

**– టీచర్ అవతారమెత్తిన ట్రాక్టర్ డ్రైవర్లు!**

అన్నింటికంటే విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ పాఠశాలల్లో విద్యాబోధన చేసేందుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులు కరువయ్యారు. విద్యా వాలంటీర్ల నియామకంలో జరుగుతున్న ఆలస్యం లేదా నిర్లక్ష్యం వల్ల, బట్టీల వద్ద పనిచేసే ట్రాక్టర్ డ్రైవర్లు, క్లీనర్లు లేదా చదువు రాని హెల్పర్లు 'టీచర్లు'గా అవతారమెత్తుతున్నారు. కేవలం పిల్లలను ఒకచోట కూర్చోబెట్టడమే వారి పనిగా మారింది తప్ప, అక్కడ అక్షరాస్యత అన్నదే కనిపించడం లేదు. సరైన బోధన లేక పిల్లలు ప్రాథమిక విజ్ఞానాన్ని కూడా కోల్పోతున్నారు.

**– అక్షరాస్యతపై తీవ్ర ప్రభావం**

చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల ఈ పిల్లల భవిష్యత్తు అంధకారమవుతోంది. ప్రాథమిక విద్య అందకపోవడంతో వీరు తిరిగి తమ తల్లిదండ్రుల వలె అసంఘటిత రంగంలో తక్కువ వేతనానికి పని చేసే కూలీలుగానే మిగిలిపోతున్నారు. ఇది కేవలం ఆ కుటుంబాల సమస్య మాత్రమే కాదు, రాష్ట్ర అక్షరాస్యత రేటుపై మరియు సామాజిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదానికి అర్థం లేకుండా పోతుంది. రేపటి పౌరులకు అక్షర జ్ఞానం లేకపోతే దేశం అంధకారంలోకి వెళ్లే పరిస్థితి లేకపోలేదు. బాలల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు కేటాయిస్తున్న బాలల సంరక్షణ సమితి, బాల కార్మికుల నిర్మూలన సంస్థ ఎన్నో ఉన్న వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇకనైనా ఉన్నతాధికారులు ఇటుక బట్టీల వద్ద ఉన్న పిల్లలపై దృష్టి సారించి ఇటుక బట్టి యజమానులపై చర్యలు తీసుకుంటూ వారికి విద్య బోధనలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు, సామాజికవేత్తలు కోరుతున్నారు.

# ఆనంద్ భాయ్ జోషి మొదటి మహిళా

## డాక్టర్ జయంతి




**వేములవాడ,మార్చ్,31:ప్రజాజ్యోతి.**

ఆనంద్ బాయి జోషి మహా రాష్ట్రలోని పూణే నగరం నందు ఒక సంపన్న కుటుంబంలో 31 మార్చి 1865 రోజున జన్మించారు 19వ శతాబ్దంలో తీవ్ర సామాజిక అడ్డంకులు మరియు అనారో గ్యాన్ని జయించి అమెరికాలోని పెన్సిల్వేనియా ఉమెన్స్ మెడికల్ కాలేజీ నుండి వైద్య పట్టా (ఎం డి )పొందారు ఆమె 9వ ఏటని గోపాల్ రావు జోషితో వివాహం జరిగింది 14 ఏళ్ల వయసులో వైద్య సదుపాయాలు లేకపోవడం వల్ల ఆమె తన బిడ్డను కోల్పోయారు ఇదే ఆమెను వైద్యురాలిగా మారేలా ప్రేరేపించింది ఆ ఆమె భర్త మద్దతు సామాజిక విమర్శలను ఎదుర్కొని అమెరికా వెళ్లిన మొట్టమొదటి మహిళా చరిత్ర సృష్టించారు 1886లో 21 ఏళ్ల వయసులో హిందువుల స్త్రీ జననంగా శిష్యు సంబంధిత వైద్యంపై పరిశోధన చేసి డాక్టర్ రేట్ పట్టా పొందారు అమెరికా నుండి తిరిగి వచ్చినంక క్షయ వాదితో 22 ఏళ్ల వయసులో మరణించారు

# ఫౌండర్ వి.హరీష్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు

**మినీ గురుకుల పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ**

**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**



**ధర్మారం,మార్చి31(ప్రజా జ్యోతి న్యూస్):**

విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వాళ్ళ హరీష్ రెడ్డి 42వ జన్మదినం సందర్భంగా ధర్మారం మండలం ఖిలావనపర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. వాళ్ళ. హరీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతే కనకయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం ధర్మారం మండల కేంద్రంలోని మినీ గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖిలవనపర్తి గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య,మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బొల్లం మల్లేశం,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గాజుల శ్రీనివాసగౌడ్, కొమురయ్య యాదవ్,మారేడ్ పల్లి మాజీ ఉపసర్పంచి ఆకిరెడ్డి రామయ్య,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# జాగృతిలో చేరికలు



**కరీంనగర్, మార్చి 31 ( ప్రజాజ్యోతి )**

ంకరీంనగర్‌లో తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు జాగృతిలో చేరారు. మైనారిటీ మహిళా నాయకురాలు అసియా సుల్తానా, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోష్కి కుమార్ జాగృతిలో చేరగా, జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా హరిప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఎన్నికల హామీలు అమలు కాలేదని, రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించలేదని, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, పేదలు నిరాశకు గురవుతున్నారని ఆరోపించారు. పెన్షన్లు, ఉద్యమకారుల హామీలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే జాగృతి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో జిల్లా నాయకులు, విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల పై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తగదు

**మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్**




**కరీంనగర్ టౌన్,మార్చి 31 (ప్రజాజ్యోతి )**

రిటైర్డ్ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మేయర్, మాజీ సివిల్ సప్లయ్స్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులను కలిసి వారి సమస్యలపై స్పందించారు. పదవీ విరమణ అనంతరం ఇవ్వాల్సిన పెన్షన్ బకాయిలు, డీఏలు, పీఆర్సీ, గ్రాట్యుటీ, జీపీఎఫ్ వంటి చెల్లింపులు పెండింగ్‌లో ఉండడం దురదృష్టకరమని అన్నారు. ఉద్యోగులు హక్కుల కోసం కార్యాలయాలు, కోర్టుల చుట్టూ తిరగాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు .ప్రభుత్వం భారీ ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తూ, ఉద్యోగుల బకాయిలను నిర్లక్ష్యం చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది బకాయిల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.

తక్షణమే బకాయిలను విడుదల చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# జనగణనలో మాస్టర్ ట్రైనర్లు కీలకం

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- సీఎంఎంఎస్, డిజిటల్ విధానం, హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ పై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి - 31(ప్రజాజ్యోతి)**

జనగణన - 2027 లో మాస్టర్ ట్రైనర్లు కీలకమని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జనగణన 2027లో భాగంగా సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్, (సీఎంఎంఎస్), డిజిటల్ విధానం, హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ పై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు కొనసాగుతుండగా, మంగళవారం కలెక్టర్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. జనగణన సేకరించే వివరాలు కీలకమని స్పష్టం చేశారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్, ఇతర అన్ని అంశాలపై డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ మాస్టర్ ట్రైనర్ శివ రామ కృష్ణ పూర్తి స్థాయిలో వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతి అంశంపై తెలిపారు. శిక్షణలో జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, గణాంక అధికారి సంపత్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



# తెర్లుమద్ది గ్రామంలో రైతులకు ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ



**ముస్తాబాద్, మార్చి 31( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండలంలోని తెర్లుమద్ది గ్రామంలో రైతుల సంక్షేమం దృష్ట్యా మంగళవారం ఒక మంచి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ సహకారంతో 86 మంది రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. వేసవి కాలంలో కూరగాయల కొరతను ముందుగానే గుర్తించి, రైతు సోదరులకు టమాటా, బెండకాయ, మిర్చి, తోటకూర, పాలకూర వంటి విత్తనాలను అందజేశారు. ఈ విత్తనాలు రైతులకు ఆదాయం పెంచడంతో పాటు, గ్రామంలో కూరగాయల లభ్యతను కూడా మెరుగుపరచనున్నాయి. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి గోవర్ధన్, వ్యవసాయ శాఖ అధికారి అనూష, ఏ ఈ ఓ నరేష్, గ్రామ కార్యదర్శి సౌజన్యతో పాటు వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, నీతేట్ల రూప, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య--స్వామి, మామిండ్ల కనకవ్వ--శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన కూరగాయల రైతులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని స్వాగతించారు. వేసవి కాలంలో రైతులకు ఉపయోగపడే విధంగా విత్తనాలను పంపిణీ చేసినందుకు సర్పంచ్ బైతి దుర్గమ్మను రైతులు అభినందించారు.

# పంట మార్పిడి పై అవగాహన సదస్సు

**తంగళ్ళపల్లి మార్చి31(ప్రజా జ్యోతి)**



తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సిరిసిల్ల ఆధ్వర్యంలో జిల్లెల్ల గ్రామంలో పంట మార్పిడి పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.సాయికుమార్ మాట్లాడుతూ రైతులు వరికి బదులుగా ప్రత్యమ్నయ పంటలైన మొక్కజొన్న, పొద్దుతిరుగుడు,నువ్వులు,కంది వంటి పంటలు వేసుకోవాలని సూచించారు. రైతులు పంట మార్పిడి చేయడం ద్వారా వైవిద్యం పెంపోందిస్తూ అధిక దిగుబడులను సాధించవచ్చని వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల ప్రొఫసర్ డాక్టర్ మధుకర్ రావు తెలిపారు. అదేవిధంగా పంటల మార్పిడి వేయడంలో ఎటువంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని శాస్త్రవెత్తలు రైతుల నుండి సమాచారం సేకరించారు. మండల వ్యవసాయ అధికారి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ వరికి బదులుగా ఆయిల్ పామ్ సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గౌతమి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ మరియు రైతులు పాల్గొన్నారు.

# బి సి జనగనన జరిగికే నియోజకవర్గల పునర్ విభజన జరగాలి. పొలాస. నరేందర్ బి సి రాష్ట్ర నాయకుడు

**వేములవాడ, మార్చ్,31:ప్రజాజ్యోతి.**



బీసీల ఆత్మ గౌరవానికి,భద్రతకు "బీసీ రక్షణ చట్టం"తేవాలి! జన గణనలో బీసీ కుటుంబాలను లెక్కించాలిబీసీల ఆత్మ గౌరవానికి, భద్రతకు భంగం కలగకుండా ఉండేందుకు "బీసీ రక్షణ చట్టం"తేవాలని ఈ చట్టం ద్వార బీసీలపై జరిగే దాడులు,బెదిరింపులు,వేధింపులు,కులం పేరుతో దూషణలు,సామాజిక బహిష్కరణనలను అరికట్టవచ్చుని, కేంద్రం దేశవ్యాప్తంగా చేపట్టుచున్న జన గణనలో బాగంగా రాష్ట్రంలో ఏప్రిల్ 26 నుండి చేపట్టే జనగణనలో బీసీ కుటుంబాలను లెక్కించాలని,కేంద్రంలో పెండింగ్లో నున్న బీసీ బిల్లులను ఆమోదించాలని,కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని,చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాకనే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను పొలాస నరేందర్ కోరారు.

# పశువుల పాక నిర్మాణానికి 52,000 రూపాయల చెక్కు పంపిణీ

**సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ**



**గంభీరావుపేట మార్చి 31 (ప్రజా జ్యోతి):**
గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలోఉపాధి హామీ పథకం లో భాగంగా మల్లవరం చంద్రారెడ్డి  పాశువుల పాక నిర్మించుకోగా వారికీ మంగళవారం రోజున52000/--రూపాయల చెక్కు సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం మరియు పాలకవర్గం  చేతుల మీదుగా చెక్కును  అందజేశారు.

# కేపీ నరేందర్ రావు సేవలు చిరస్మరణీయం




**ధర్మారం, మార్చి31(ప్రజా జ్యోతి న్యూస్):**
మండలంలోని పత్తిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కేపీ నరేందర్ రావు సేవలు మరువలేనివని మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు.మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో నరేందర్ రావు పదవీవిరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఆయన రెండున్నరేళ్ల పాటు ప్రధానోపాధ్యాయుడిగా, కాంప్లెక్స్ హెడ్‌గా పనిచేస్తూ పాఠశాల అభివృద్ధి,మౌళిక వసతుల కల్పన,గుణాత్మక విద్య పెంపుకు కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వసంత,షీలా,వెంకటేశ్వర్లు, సత్యం,రమేష్,వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు,కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్లు,మండల విద్యా వనరులకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీతా విద్యాలయంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**చొప్పదండి, మార్చి 31 (ప్రజా జ్యోతి):**



చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జేమ్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ,ద్వితీయ, తృతీయ విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ బ్రోంజ్ మెడల్ లు బహుకరించారు. వీటితోపాటు ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ లను  పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి , పాఠశాల డైరెక్టర్ లింగారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.అలాగే గురుకులాల్లో సీట్లు సాధించిన ఏడుగురు విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ లింగారావు తల్లిదండ్రుల సమక్షంలో అభినందించారు.

# రుక్మాపూర్ జెడ్పిహెచ్ఎస్ లో ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్

**చొప్పదండి, మార్చి 31 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అంటే ఒకే భారతదేశం, ఉత్తమమైన దేశమని భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం యొక్క లక్షణమని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 140 వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని 2015 ఆగస్టు 31 నుండి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. దీనిలో భాగంగా హర్యానా రాష్ట్రానికి, తెలంగాణ రాష్ట్రానికి మధ్య లింకు చేశారని అన్నారు. హర్యానా రాష్ట్రం సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వేష భాషలు, జీవన విధానం తెలంగాణ రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు తెలుసుకునే విధంగా కార్యక్రమం చేపట్టారన్నారు.




తెలంగాణ రాష్ట్రం సాంస్కృతి సాంప్రదాయాలు, వేష భాషలు, జీవన విధానం రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు తెలుసుకునే విధంగా చేశారన్నారు. ఒక రాష్ట్రం జీవన విధానం ఇంకొక రాష్ట్రం అవగాహన చేసుకుని భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదాన్ని తెలియజేయడం కొరకు ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని చెప్పారు. దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య ఒక రాష్ట్రానికి ఇంకొక రాష్ట్రానికి మధ్య లింకు చేస్తూ ఆయా రాష్ట్రాల విభిన్న సంస్కృతులు సాంప్రదాయాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఆచార వ్యవహారాలను, వేష భాషలు, జీవన విధానం తెలుసుకొని భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచించే విధంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు, ఏక్ భారత్ శ్రేష్ఠభారత్ ప్రోగ్రాం కన్వీనర్ ఉమాదేవి, ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, గట్టు శ్రీవాణి, మాధవరావు శారద, బండపల్లి మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్, సి ఆర్ పి సురేందర్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సజావుగా మంథని సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**మంథని, మార్చి 31 (ప్రజాజ్యోతి):**
మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం జరిగిన 88వ సర్వ సభ్య సమావేశం సజావుగా జరిగింది. సంఘ అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ జమ ఖర్చుల పట్టికను చదివి వినిపించారు. సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమివ్వడం తో పాటు సభ్యుల సూచనలను తీసుకున్నారు. ఈ సందర్భంగా గుంజపడుగు గ్రామ శివారులో 4ఎకరాల ప్రభుత్వ స్థలంలో రూ. 3.40కోట్లతో పీఎం కుసుమ్ ద్వారా నిర్మిస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ పనులు దాదాపుగా పూర్తికావడానికి వచ్చిందని, పవర్ ప్లాంట్ నుంచి పవర్ గ్రిడ్ కు కనెక్టివిటీ పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలో పనులు పూర్తి అయి మరో నెల రోజుల్లో విద్యుత్ ఉత్పత్తి జరగనుందని కార్యదర్శి అశోక్ కుమార్ తెలిపారు.

సమావేశంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, టీ జీ ఈ ఆ రి ్ న ల వ ే దా ర ం శశిభూషణ్ కాచే, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ఆర్టిఐ మెంబర్ మంథని సురేష్, కెడిసిసి బ్యాంకు ఎ ే ం ఎ ే జ ర్ కె.ఉదయశ్రీ, సంఘ మాజీ చైర్మన్ లు కొత్త శ్రీనివాస్, ఎక్కేటి అనంత రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ ఆకుల కిరణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘ మాజీ డైరెక్టర్లు, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగిశీచారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎల్లంకి వంశీధర్, మాచిడి రాజుగౌడ్, జంబోజు శ్రీమతి సమ్మయ్య, వేముల లక్ష్మి సమ్మయ్య,



మద్దికట్ల స్రవంతి, కుర్ర లింగయ్య, సర్పంచు లు ఆర్ల నాగరాజు, గుడిసె గట్టయ్య యాదవ్, పోచయ్య, సంఘ మాజీ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, రావికశీటి సతీష్ కుమార్, పెద్దిరాజు ప్రభాకర్, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు గోటికార్ కిషన్, గుండా పాపారావు, పర్శవేన మోహన్, అయిలి శ్రీనివాస్, ఊట్ల అనిల్, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. .

# గాలి కుంట వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి

**- పశు వైద్యాధికారి డాక్టర్ బి. కళ్యాణి**

**రామగిరి, మార్చి 31 (ప్రజాజ్యోతి) :**
గాలి కుంట వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి సర్పంచ్ పల్లె ప్రతీమ పీవీరావు, పశు వైద్యాధికారి డాక్టర్ బి. కళ్యాణి తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన పశు వైద్య శిబిరంలో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు మాట్లాడుతూ పశువుల్లో వేగంగా వ్యాపించే గాలి కుంట వ్యాధిని నివారించేందుకు ప్రతి రైతు తమ పశు వులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధి కారణంగా పశువుల ఆరోగ్యం దెబ్బతిని పాల ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా గ్రామాల వారీగా ఉచిత టీకా శిబిరాలు నిర్వహిస్తోందని తెలిపారు. పశు



వైద్యాధికారి డాక్టర్ బి. కళ్యాణి మాట్లాడుతూ ప్రతి పశువుకు ఆరు నెలలకు ఒకసారి టీకా వేయించడం, పశువులను శుభ్రమైన గాలి ప్రసరించే ప్రదేశాల్లో ఉంచడం, కొత్తగా కొనుగోలు చేసిన పశు వులను కొంతకాలం వేరుగా ఉంచడం, జ్వరం, నోటి పుండ్లు, కాళ్ల గాయాలు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే పశు వైద్యుడిని సంప్రదించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రామగిరి మండలంలో మొత్తం 7200 పశువులు ఉండగా ఇప్పటివరకు 5165 పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బి.ఎల్.ఓ ఎస్. నారాయణ, అసిస్టెంట్ మల్లికార్జున్, గోపాలమిత్రులు మార్గ శ్రీనివాస్, కుమార్, కత్తెర్ల విజయ్, జక్కుల శ్రీనివాస్, రైతు నాయకులు కొండు అంజన్న, సందెవేన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్రంలో 10 వేల కోట్లు మహిళలు చార్జీలు ఆదా చేసిన సందర్భంగా వేడుకలు**

**పలువురు మహిళలకు ఉచిత బస్సు టికెట్ అందించిన కలెక్టర్**

**ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతుల అందజేత**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి-31(ప్రజాజ్యోతి )**

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.హా

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ.10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు మహిళలకు ఉచిత బస్ టికెట్ అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగిం చుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు.కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.





పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు.

సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు

అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డీఎంలు ప్రకాశరావు, శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు లేని రాష్ట్రమే మా లక్ష్యం

**తెలంగాణ ప్రభుత్వ తీర్మానం చారిత్రాత్మకం**

**డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి వన్ హాస్పిటల్**



**కరీంనగర్ టౌన్ మార్చి 31 (ప్రజా జ్యోతి )**

రాష్ట్రంలో అత్యంత ప్రమాదకరమైన పారాక్వాట్ గడ్డి మందును నిషేధిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ప్రముఖ వైద్యులు, వన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నిర్ణయం వేలాది మంది రైతుల ప్రాణాలను కాపాడటంలో కీలక భూమిక పోషిస్తుందని కొనియాడారు. పారాక్వాట్ విషానికి సరైన విరుగుడు లేకపోవడం వల్ల ఎంతో మంది అమాయక రైతులు ప్రాణాలు కోల్పోయారని, ఈ నిషేధంతో అటువంటి విషాదాలకు ఇకపై తావుండదని ఆశాభావం వ్యక్తం చేశారు.

పారాక్వాట్ దుష్ప్రభావాలపై తాము చేస్తున్న పోరాటాన్ని గుర్తించి, శాసనసభ వేదికగా నిర్ణయం తీసుకోవడమే కాకుండా.. దీనిపై కేంద్రానికి ఏకగ్రీవంగా తీర్మానం పంపిస్తామని ప్రకటించడం సంతోష దాయకమన్నారు. ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. క్షేత్రస్థాయిలో పారాక్వాట్ అమ్మకాలను పూర్తిగా నిలిపివేసి, ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. 'పారాక్వాట్ రహిత తెలంగాణ' దిశగా ఇది గొప్ప ముందడుగు అని ఆయన పేర్కొన్నారు.నెఫ్రాలజిస్ట్ డాక్టర్ చాందిని, డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ.. పారాక్వాట్ సేవించడం వల్ల ముందుగా మూత్రపిండాలు, ఆ తర్వాత ఊపిరితిత్తులు, కాలేయం పూర్తిగా దెబ్బతింటాయని వివరించారు. ఈ ప్రయాణంలో సహకరించిన రైతు సంఘం చైర్మన్ కోదండరెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎంపీ సురేష్ రెడ్డి, ఎంపీ మనోజ్ షా, ఎంపీ ఈటెల రాజేందర్,కెంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమార్,

ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, ఎమ్మెల్యేలు డాక్టర్ కే సత్యనారాయణ, పి. హరీష్, మేడిపల్లి సత్యంతో పాటు ప్రజాప్రతినిధులు, , రైతులకు, ప్రజలకు , ప్రభుత్వ అధికారులుకు, వైద్యులకు, వైద్య సంఘాల కు, కళాకారులకు

మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ఏసీపీ డాక్టర్ ప్రతాప్, డాక్టర్ గోవింద్ యాదవ్, గాయకుడు పొద్దు పొడుపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంతోష్ రెడ్డి తండ్రి మృతి..

## పరామర్శించిన కృష్ణారెడ్డి



**వీణవంక, మార్చ్ 31( ప్రజాజ్యోతి )**

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. హనుమకొండ బీజేపీ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి తండ్రి కొలను మధుసూదన్ రెడ్డి పరమపదించారని తెలిసి, కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక నాయకులతో కలిసి వారి స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొడుగు నర్సయ్య కుటుంబాని పరామర్శించిన రసమయి



**ఇల్లంతకుంట మార్చ్ 31(ప్రజా జ్యోతి) :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన గొడుగు నర్సయ్య నిన్న అనారోగ్యంతో మరణించగా మంగళవారం నాడు మానకొండూరు మాజీ ఎం ఎల్ ఏ రసమయి బాలకిషన్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు రసమయి వెంట మాజీ ఎం పి టి సి ఒగ్గు నర్సయ్య ఎం డి సదుల్ సింది తిరుపతి లు ఉన్నారు

## బిఆర్ఎస్ ను వీడి తెలంగాణ జాగృతి

## పార్టీలో చేరిన కూర సురేష్

**-వివిధ పార్టీకి చెందిన నాయకులు**

**గంభీరావుపేట మార్చి 31(ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పనిచేస్తున్న ప్రస్తుత బిఆర్ఎస్ నాయకుడు కూర సురేష్, మంగళవారం రోజు హైదరాబాదులోని జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో సురేష్ తో పాటు ఎర్ర నరసయ్య, కొల్లమద్ది రంగారావు ల కు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి వచ్చిన సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలిపారు.కూర సురేష్ మాట్లాడుతూ, బీసీ సామాజిక వర్గం అభివృద్ధి ముఖ్యమని, తెలంగాణ జాగృతి వల్ల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.



## చామనపల్లి హత్య కేసులో సంచలన తీర్పు

### - 15 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధించిన జిల్లా కోర్టు

**కరీంనగర్ క్రైం,మార్చి 31,ప్రజాజ్యోతి:**
కొన్నేళ్ల క్రితం కరీంనగర్ రూరల్ పరిధిలోని చామనపల్లి గ్రామంలో చోటుచేసుకున్న బోజ్జ తిరుపతి హత్య కేసులో జిల్లా ప్రధాన,సెషన్స్ కోర్టు మంగళవారం సంచలన తీర్పును ఇచ్చింది,ఈ కేసులో నిందితులుగా ఉన్న 15 మందికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు తలో రూ.1,500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ప్రకటించారు.2019 ఏప్రిల్ 19న గ్రామ పొలిమేరలో ఈ ఘటన జరిగింది.మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడిగా ఉన్న బోజ్జ తిరుపతి సభ్యత్వం నుంచి తొలగించిన విషయంపై కక్ష పెంచుకున్న నిందితులు పథకం ప్రకారం దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.రాళ్లతో దాడి చేసి,తువాలుతో గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు.మృతుడి భార్య సమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, కోర్టులో పక్కా ఆధారాలు సమర్పించారు.దీంతో నిందితులైన మయాకల ధర్మరాజం సహా మొత్తం 15 మందికి శిక్ష పడింది.ఈ కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన పోలీసులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్,కోర్టు సిబ్బందిని సీపీ గౌస్ ఆలం అభినందించారు.

## నాలుగు దశాబ్దాల సేవలకు ముగింపు
## ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్ కు ఘనంగా వీడ్కోలు



**చిగురుమామిడి /మార్చి 31, ప్రజా జ్యోతి**
చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపర్డెంట్ (మండల పర్యవేక్షకులు) ఇంచార్జ్ ఎంపీవో గా విధులు నిర్వహించే పదవి విరమణ పొందుతున్న మహమ్మద్ ఖాజా మోయినుద్దీన్ ను తోటి పంచాయతీరాజ్ ఉద్యోగులు పూలమాలలు, శాలువాతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపి వో ఖాజా మోయినుద్దీన్ చేసిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా, మండల ప్రజలతో, తోటి ఉద్యోగులతో మెదిలి అందరి మన్నలు పొందారాని, పలువురు అన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, వారి అభిమానులు, బంధుమిత్రులు, వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మార్క రాజు , తాజా మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి గికూరు రవీందర్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు, మరియు వారి అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రప్రభ వాహనంపై శ్రీ
## సీతారామచంద్ర స్వామి ఊరేగింపు

**గంభీరావుపేట మార్చి 31 (ప్రజా జ్యోతి):**
గంభీరావుపేట మండల కేంద్రంలోహా శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజు ఉదయం సుదర్శన హోమం లో భక్తులు పాల్గొన్నారు, స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం నుండి బయలుదేరినస్వామివారిని రాత్రి శ్రీచంద్రప్రభ వాహనంపై సీతారామస్వామి ని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళ హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.



## మహాలక్ష్మి పథకంతో మహిళల ఆర్థిక ప్రగతి: వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,మార్చ్,31:ప్రజాజ్యోతి.**
తిప్పాపూర్ బస్టాండ్‌లో '10 వేల కోట్ల ఆదా' వేడుకలు.. మహిళా ప్రయాణికులకు సత్కారందక్షిణ కాశీ నుండి పుణ్యక్షేత్రాలకు బస్సు సౌకర్యాల ఏర్పాటు: ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషివేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు రూ.10 వేల కోట్ల ప్రయాణ ఛార్జీలు ఆదా చేసిన సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై మహిళా ప్రయాణికులకు ఉచిత టికెట్లు అందజేసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ నుండి ఇతర ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశారని కొనియాడారు. నియోజకవర్గంలో మహిళా సంఘాల ఆర్థిక ఎదుగుదల కోసం ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ఆరు బస్సులను ఏర్పాటు చేశామని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆదా అవుతున్న నగదును మహిళలు తమ పిల్లల చదువులకు, కుటుంబ అవసరాలకు వాడుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, డిపో మేనేజర్ శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అభియాన్ కార్యక్రమం

**కొనరావుపేట, మార్చి.31(ప్రజాజ్యోతి)**
కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ ,ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మండల ప్రశిక్షణ మహా అభియాన్ 2026 సందర్భంగా 24 గంటల శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు ,జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి , హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతం సమాజంలో చిట్ట చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరాలే అన్న భావనతో ప్రతి కార్యకర్త మార్గదర్శకమని అన్నారు. అదే భావంతో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకోనీ పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ పార్టీ బలమని ఒక కార్యకర్త తన వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ మరియు దేశ ప్రయోజనాలను ముందు ఉంచాలని తెలిపారు పార్టీ ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో అంకితభావంతో నిర్వర్తిస్తేనే బిజెపి మరింత బలపడుతుందని అన్నారు. ఇలాంటి శిక్షణ శిబిరాలు కార్యకర్తలకు పార్టీ చరిత్ర సిద్ధాంతాలు విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించి నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాసేవలో ముందుండాలని కోరారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పని చేస్తే భవిష్యత్తులో బిజెపి ఘనవిజయాలు సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా కొనరావుపేట మండలానికి విచ్చేసిన చేన్నమనేని వికాస్ రావును కొనరావుపేట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ



కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మధుకర్ ,ఉపాధ్యక్షులు శీలం రాజు, కార్యదర్శి సురేందర్ రావు ,కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం ,మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ ,మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చింతల పరశు రాములు,చీకటి మధు, ఎల్లరామ్ రెడ్డి ,వెలుపుల తిరుపతి ,సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కల దేవి జలంధర్, జింక వెంకటి, మైలారం వెంకటేష్,సాయి కృష్ణ ,మైపాల్ ,వెంకటేష్, బాలరాజు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## చికెన్ వ్యాపారుల పై కంపెనీల దౌర్జన్యం...

### రాష్ట్ర వ్యాప్త చికెన్ షాప్స్ బంద్ పిలుపుకు కరీంనగర్‌లో చికెన్ షాప్ యజమానుల సంపూర్ణ మద్దతు

**కరీంనగర్ టౌన్ మార్చి 31 (ప్రజా జ్యోతి )**
తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఇచ్చిన బంద్ పిలుపుకు కరీంనగర్ జిల్లా చికెన్ సెంటర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కంపెనీలు మార్జిన్ ఇవ్వకుండా వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయనే ఆరోపణలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

బుధవారం జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎండి నవాబ్ మాట్లాడుతూ, "మార్టిన్ (మార్జిన్) ఇవ్వని కొన్ని కంపెనీలు తమ దౌర్జన్యాన్ని కొనసాగిస్తూ చిన్న వ్యాపారులను నష్టాల్లోకి నెడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో లాభాలు రావడం దూరంగా ఉండగా, వ్యాపారం కొనసాగించడమే కష్టంగా మారింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.



ఈ అన్యాయానికి నిరసనగా ఏప్రిల్ 1, 2026 నుండి చికెన్ సరఫరా వ్యవస్థలో మార్పులు చేపడుతూ, కంపెనీలు విధించిన తక్కువ మార్జిన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాఖ బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, సరైన మార్జిన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.చికెన్ వ్యాపారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని సంఘం నాయకులు స్పష్టం చేశారు. త్వరలో కార్యాచరణ చేపట్టి కరీంనగర్ లో చికెన్ షాపులు బంద్ పై నిర్ణయం తీసుకుంటమన్నారు.ఈ సమావేశంలో ఎస్.వి. రాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.డి. యునస్, బాలాజీ, జాయింట్ సెక్రటరీ రహిం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన

# కల్పించిన ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్

**రాజన్న సిరిసిల్ల, మార్చి 31 (ప్రజా జ్యోతి )**

పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాలలో పై అధికారుల ఆదేశాల మేరకు అర్రైవ్ అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా ట్రాఫిక్ నియమ నిబందనలను విద్యార్థులకు సిరిసిల్ల ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్ పట్టణ సీఐ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి వారి ఇంటి నుండి పాఠశాలలకు వెళ్లి క్షేమంగా గమ్యస్థానాన్ని చేరుకోవాలంటే మోటార్ వాహన చట్టంలోని నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఈ సమావేశం ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు సైకిళ్ల ద్వారా, వారి తల్లిదండ్రులు ,డ్రైవర్లు, ద్విచక్ర వాహన దారులు, త్రిచక్ర వాహనదారులు, చతుశ్చక్ర వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పారు.

ఇందులో భాగంగా స్పీడ్ డ్రైవింగ్, రాష్



ఉ నెగ్లిజెంట్ డ్రైవింగ్, జీబ్రా క్రాసింగ్, వియరింగ్ హెల్మెట్, సీట్ బెల్ట్,ట్రిపుల్ రైడింగ్ వంటి పలు అంశాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఇందులో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించి సమాజ ఉన్నతిలో పాలుపంచుకోవాలని మోడెం సురేష్ గారు చెప్పారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజిరెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ దిలీప్ ,ఉపాధ్యాయులు,300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ కీర్తి-శిఖరం,సాహితీ దిగ్గజ సర్వస్వం కపిలవాయి

**విక్కుర్తి లక్ష్మీనారాయణ**

**వేములవాడ,మార్చ్,31:ప్రజాజ్యోతి.**

నలుగురు ముఖ్యమంత్రులతో సన్మానం చేయించుకున్న ఏకైక సుప్రసిద్ధ కవి, పండితుడు, జ్యోతిష్కుడు, చరిత్రకారుడు, ఉపాధ్యాయుడైన కపిలవాయి లింగమూర్తి 98 వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో కపిలవాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడమైనది.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " తెలంగాణ కీర్తి శిఖరం, సాహితీ దిగ్గజ సర్వస్వం ఐన కపిలవాయి లింగమూర్తి మహబూబ్ నగర్ జిల్లా జీనుకుంటలో 1928 మార్చి 31న మాణిక్యమ్మ, కపిలవాయి వెంకటాచలం దంపతులకు జన్మించాడని, తన మేనమామ చేపూరి లక్ష్మయ్య పాండిత్యాన్ని చూసి ప్రేరణ పొంది, చిన్నతనం నుంచే ఆయనతో సంభాషించడం ద్వారా శాస్త్ర - చారిత్రక పరిజ్ఞానం, జ్యోతిష నైపుణ్యం, సంస్కృతం - తెలుగు నిఘంటువులపై పట్టు, సాహిత్యం పై అపారమైన ప్రేమను లింగమూర్తి సంపాదించాడని, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ (తెలుగు సాహిత్యం) లో ఆయన పట్టభద్రుడయ్యారని, 1954లో నాగర్ కర్నూల్ లోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరి, ఆ తర్వాత ఏంఓఎల్ (మాస్టర్ ఆఫ్ ఓరియంటల్ లెర్నింగ్) లో శిక్షణ పొంది పాలెం లోని శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కళాశాలలో 1972లో హిస్టరీ లెక్చరర్ గా చేరారని, 1983 ఫిబ్రవరిలో పదవీ విరమణ చేశారని, సాహితీవేత్త డాక్టర్ లింగమూర్తి తెలుగు కవిత్వం, తెలుగు గద్యం రెండింటిలోనూ ప్రావీణ్యం సంపాదించారని, తెలుగు సాహిత్యంలో 100 పైగా పుస్తకాలు రాశారని, సాహిత్యంలోని అన్ని ప్రక్రియల్లో లింగమూర్తి నిష్ణాతుడిగా ప్రసిద్ధి చెందారని, ఉన్నత ప్రమాణాలను పాటించడంలో, వాస్తవిక ప్రదర్శనను ప్రోత్సహించడంలో ఆయనకు ఆయనే సాటి అని, సాహిత్యానికి ఎనలేని సేవ చేయడమే కాకుండా అనేక ప్రాచీన తాళపత్ర శాసన రచనలను వెలుగులోకి తీసుకురావడానికి కృషి చేశారని, ప్రాచీన తెలుగు సాహిత్యం, భాష నుంచి సంస్కృతీ నిర్దిష్ట పదాలు, మాండలికాలను సేకరించి వాటి అర్థాన్ని, వాటి వాడుకను వివరించారాయన అని, ఈ సంకలనం తెలంగాణ భాషకు కపిలవాయి ప్రసాదించిన నిజమైన వరం అని, తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తెలుగు విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్న తొలి వ్యక్తి కపిలవాయి అని, కపిలవాయికి రాష్ట్రస్థాయిలో అనేక సన్మానాలు జరిగాయని, 1983లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆయనను సన్మానించారని,



తర్వాత కాలంలో ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి సత్కరించారని, తెలంగాణ రాష్ట్ర సమితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూడా ఆయనను సన్మానించారని, నలుగురు ముఖ్యమంత్రులతో సన్మానం చేయించుకున్న ఏకైక కవి పండితుడు కపిలవాయి అని, తెలంగాణ సాహితి దిగ్గజం కపిలవాయి లింగమూర్తి 2018 నవంబర్ 6న కన్నుమూశారని, సాహితీ లోకం మహోన్నత వ్యక్తిని కోల్పోయినా ఆయన అందించిన సాహిత్యం మాత్రం అజరామరం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు చైన్ స్నాచింగ్‌పై అప్రమత్తత ఉండాలి

**ఎస్ఐ ఎం.ప్రవీణ్ కుమార్**

**ధర్మారం మార్చి31(ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం గ్రామంలో మంగళవారం రోజున ప్రజలకు,ముఖ్యంగా మహిళలకు చైన్ స్నాచింగ్ దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని ధర్మారం ఎస్ఐ ఎం.ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండి తమ భద్రతపై శ్రద్ధ వహించాలని తెలియజేశారు.



## ట్రాఫిక్ పోలీసులు, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

**పాల్గొన్న ట్రాఫిక్ ఎస్ఐ రాజు,స్థానిక సర్పంచ్ రెడ్డవేణి పరశురాములు**



**వేములవాడ,మార్చి,31:ప్రజాజ్యోతి.**

వేములవాడ అర్బన్ గ్రామీణ మండలం,సంకెపల్లి స్టేజీ వద్ద తరచూజరుగుతున్నప్రమాదాలను అరికట్టేందుకు,మంగళవారం రోజున ట్రాఫిక్ పోలీసులు, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో... హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు, సర్పంచ్ రెడ్డవేణి పర్శరాములు వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనదారులు వేగ నియంత్రణ పాటించి, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా హనుమాన్ శోభాయాత్ర

**- రామనామస్మరణతో మారు మోగిన పురవీధులు**

**- మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు...**

**కొనరావుపేట, మార్చి .31(ప్రజాజ్యోతి) :**



కోనరావుపేట మండల కేంద్రంలో కన్నుల పండువగా హనుమాన్ శోభాయాత్ర హనుమాన్ దీక్ష పరులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో అత్యంత సుందరంగా ముస్తాబు చేసిన వేదికలో వీర ఆంజనేయ ఉత్సవ విగ్రహన్ని ఆశీనులు చేశారు . హనుమాన్ దీక్షపరులు, భక్తుల జేజేద్వానులతో కోలాటాలతో ఆంజనేయ విగ్రహాన్ని పల్లకి సేవలో ఊరేగింపుగా వెళుతూ మహిళల మంగళహారతులతో ఘనంగా శోభాయాత్రను నిర్వహించారు ఈ కార్యక్రమానికి హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వార్షికోత్సవంలో పాత్రికేయులకు శాలువాలతో సన్మానం

**ధర్మారం:మార్చి 31(ప్రజా జ్యోతి):**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో జరిగిన వార్షికోత్సవం సందర్భంగా ధర్మారం మండలానికి చెందిన వివిధ పాత్రికేయులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న తెలంగాణ వాణి రిపోర్టర్ సుంచు మల్లేశం ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు పాత్రికేయ మండల అధ్యక్షులు ఏనుగు తిరుపతిరెడ్డి, నమస్తే తెలంగాణ రిపోర్టర్ దేవి రాజ మల్లయ్య, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, సిటీ కేబుల్ రిపోర్టర్ చంద్రమౌళి, సూర్య రిపోర్టర్ గూడూరి లక్ష్మణ్, ప్రజా జ్యోతి రిపోర్టర్ ఏదుల్ల ప్రభాకర్, టీవీ9 రిపోర్టర్ స్వామి, మైత్రి రిపోర్టర్ శ్రావణ్, నినాదం రిపోర్టర్ మదన్మోహన్, లోకల్ యాప్ రిపోర్టర్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.



## రామాజీపేట లో ఘనంగా ఆద్యాత్మిక మహోత్సవం మరియు గోపూజ కార్యక్రమం

- హిందూ సమ్మేళనం సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన బృందం





**రాయికల్, మార్చి 31 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండల పరిధిలోని రామాజీపేట గ్రామంలో మంగళవారం రోజున సాయంత్రం గ్రామ హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షుడు అయిల్లేని రాజారెడ్డి అధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమము నకు ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ శ్రీ విషక తీర్థ స్వామి శ్రీ సత్య నంద ఆశ్రమం వారు అనుగ్రహ బాషణం పాల్గొన్న భక్తులకు ప్రజలకు ఆద్యాత్మిక అనుభూతిని ఇవ్వడం జరిగింది. మరియు మరొక్క ముఖ్య వక్త నాగారాజు ఆర్ యే స్.యస్ జిల్లా కార్యవహ జగిత్యాల వారు పాల్గొన్నారు. గ్రామంలో ని భక్తులు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట భూపతిపూర్ మూటపెల్లి కొత్తపేట ఒడ్డెర కాలని గ్రామాల్లో నుండి వచ్చిన భక్తులు చాలా శ్రద్ధగా విన్నారు. ఈ సమ్మేళనం లోని కార్యక్రమములు మొదటగా సామూహిక భజన మరియు వచ్చిన మాతల చే గోపూజ కార్యక్రమము చాలా చక్కగా గోపుజా చేయగా దాని వలన వచ్చేటువంటి అద్భుత ఫలితాలను వారు చక్కగా వివరించి చెప్పగా హిందూ సమ్మేళనం లో పాల్గొన్న భక్తులు హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములు మరియు ప్రజలు ఎంతో చక్కగా శ్రద్ధ గా వారియే క్క సందేశం లు ఎంతో అనుభవం అనుభూతిని కలిగించే విధంగా చాలా మంచి అనుభూతిని ఇచ్చిందని పలువురు మా తా లు అన్నారు. స్వామిజీ లను గ్రామంలో ఉన్న వివేకానంద విగ్రహం నుండి మహిళలు గ్రామంలోని నాయకులు హనుమాన్ దీక్ష స్వాములు పెద్ద ఎత్తున మంగళ హారతి లతో స్వగతం పలికినారు. స్వామి వారిని శ్రీ రామాలయం వరకు ఎదురుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోల రాజు గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్ ఉపసర్పంచ్ ఇద్దశీ సుధీర్ రెడ్డి హిందూ సమ్మేళనం నిర్వాహకులు అయిల్లెని రాజారెడ్డి దుగ్యాల రామపతిరావు జక్కుల గురు మల్లారెడ్డి వేల్పుల స్వామి యాదవ్ హరీష్ రావు లక్ష్మీపతి రావు గుజ్జుల మోహన్ రెడ్డి గంగారెడ్డి సాయికృష్ణ హనుమాన్ స్వామి లు ఇద్దశీ తిరుపతి రెడ్డి పల్లి కొండ రవి కిరణ్ అనుమల్ల సత్యనారాయణ రేవంత్ నాగరాజు ప్రవీణ్ మహేష్ మల్లయ్య మల్లారెడ్డి రాజేందర్ సురేష్ రమేష్ శంకర్ శేఖర్ ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం

**పన్నుల వసూళ్లలో రాష్ట్రంలోనే మొదటి స్థానం**

**కమిషనర్ సేవలు అభినందనీయం...**

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్**

**జమ్మికుంట, మార్చి 31 (ప్రజాజ్యోతి) :**

జమ్మికుంట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ని మర్యాదపూర్వకంగా కలిసి జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుంకరి రమేష్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న ఆయాజ్ సేవలు అభినందనీయమని అన్నారు. ఒకవైపు అభివృద్ధి పై దృష్టి పెడుతూనే మరొకవైపు పన్నుల వసూళ్లలో సిబ్బందికి సూచనలు సలహాలు ఇస్తూ ప్రజల సహకారంతో 100% పన్నులు వసూలు చేసి రాష్ట్రంలోనే జమ్మికుంట మున్సిపాలిటీ నెంబర్వన్ స్థానంలో ఉంచడం గర్వించదగ్గ విషయమని రమేష్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి జమ్మికుంట మున్సిపాలిటీ మరింత ఉన్నత స్థితికి తీసుకువెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి అమ్మ వెంకటేష్ వేడి పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల కీలక పాత్ర”

**చల్లూర్ లో సీసీ కెమెరాల ప్రారంభం**

**- అడిషనల్ డీసీపీ వెంకటరమణ...**

**- “ఒక్క కెమెరా వెయ్యి పోలీసులకు సమానం”**

**వీణవంక, మార్చి 31(ప్రజాజ్యోతి )**

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తాయని కరీంనగర్ అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) వెంకటరమణ తెలిపారు. వీణవంక మండలంలోని చల్లూర్ గ్రామంలో గ్రామస్థుల సహకారంతో రూ.1.90 లక్షల వ్యయంతో 13 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా, మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై వాటిని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి,తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ, “ఒక్క సీసీ కెమెరా వెయ్యి మంది పోలీసులతో సమానం అన్నారు. నేరం జరిగిన వెంటనే దానిని గుర్తించి త్వరగా పరిష్కరించడంలో కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి” అని తెలిపారు . ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని, ఇప్పటికే పలు గ్రామాల్లో వాటి ఏర్పాటు కొనసాగుతోందని వివరించారు .అలాగే, కెమెరాల ఏర్పాటుతో పాటు వాటి సంరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలను అభినందించారు. అనంతరం పోలీసు అధికారులు, దాతలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్ ఫసియొద్దీన్, పాలకవర్గ సభ్యులు, నాయకులు ఎల్కపెల్లి లక్ష్మణ్, పొదిల రమేష్, తిరుపతి, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకం



**జమ్మికుంట, మార్చి31 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మునిస్పల్ పరిధిలో పరిశుద్ధ కార్మికులుగా సేవల ందించిన నలు గురు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారికి శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంలో వారు ముందుండి సేవలందిస్తున్నారని కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన వారు అనుభవజ్ఞులై, సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారని తెలిపారు. వారికి ఎటువంటి సమస్యలు ఉన్నా ఎప్పుడైనా తమ వద్దకు రావచ్చని, వారి సూచనలు పాలకవర్గానికి ఎంతో అవసరమని చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తాము కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, పొనగంటి రాము, మాచర్ల రాజు, కొలుగోరి సురేష్, తూర్పాటి చందన శంకర్, పొనగంటి విష్ణు, మైస శిరీష రవి, మంద రాజేష్, దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర గా లులకు నేలమట్టమైన వరి. మొక్కజొన్న పంటలు.

## ఆదుకోవా లంటున్న. రైతులు

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. వెన్నంపల్లి. మల్యాల .జగ్గయ్యపల్లె. మోట్లపల్లి .చిన్నరాతుపల్లి. పెద్దరాతుపల్లి .తదితర గ్రామాల్లో . వేలాది ఎకరాల్లో. వరి .మొక్కజొన్న. పంటలు. మంగళవారం రోజున వీచిన తీవ్ర గాల్పులకు వరి మక్కజొన్న పంటలు. నేలమట్టమయ్యాయి. వరి పొట్టకు వచ్చే దశలో. మొక్కజొన్న పంట. కోచే దశలో వచ్చే సమయంలో. నేలమట్టమయ్యాయి. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి .పంటలు చేతికందే ద శ లో . తీ వ్ర ం గా నష్టపోయామని. పెట్టుబడు వచ్చేపరిస్థితి కానరావడం లేదని రైతన్నలు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి. పంట నష్టపరిహారం సర్వే జరిపించి. నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.



# అక్రమ నిర్మాణం పై అధికారుల మౌనం ఎందుకో?

**- ఎఫ్ టి ఎల్ లో భవన నిర్మాణం**

**- గ్రామపంచాయతీ సిబ్బంది నోటీసులతో సరిపెడతారా?**

**- ప్రజావాణిలో ఫిర్యాదు చర్యలు శూన్యం**

**- అధికారులు తీరుపై తీవ్ర విమర్శలు**

**మల్యాల,ఏప్రిల్ 31,ప్రజా జ్యోతి:**

రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, కుంటలు కబ్జా కాకుండా ఉండాలని ఉద్దేశంతో హైడ్రా వంటి చట్టాన్ని తీసుకువచ్చి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది అక్రమ నిర్మాణాలను కూల్చితూ ఉంటే మల్యాల మండలంలో గల ఒక భవన నిర్మాణం అందుకు పూర్తి విరుద్ధంగా నిలిచింది. మల్యాల బ్లాక్ చౌరస్తా అధికారుల కార్యాలయ సముదాయానికి కూతవేటు దూరంలో ఉన్న భీముని కుంట చెరువు ఎఫ్ టి ఎల్ లో భవన నిర్మాణము అధికారుల పని నిబద్ధతను వెక్కిరిస్తోంది.

**- ఎఫ్ టి ఎల్ లో అక్రమ నిర్మాణం,గ్రామపంచాయతీ సిబ్బంది నోటీసులతో సరిపెడతారా?**

అక్రమ భవన నిర్మాణం చేపడుతున్నారని గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచారం అందించిన రెండు దఫాలుగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణం పై అధికారుల మౌనం ఎందుకో? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భవన నిర్మాణం పూర్తి కావస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో అతివృష్టి వస్తే చెరువుకబ్జాకు గురికావడం వల్ల వరద సంభవించి దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలకు ఆస్తి ప్రాణ నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. అలా జరిగితే దానికి బాధ్యులు ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



**- ప్రజావాణిలో ఫిర్యాదు చర్యలు శూన్యం**

మల్యాల బ్లాక్ చౌరస్తా సమీపంలో భీముని కుంట చెరువు కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని మల్యాల కు చెందిన యువ నాయకుడు శివ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. గత నెలలో 23వ తేదీ సోమవారం ప్రజావాణిలో అక్రమ నిర్మాణం పై ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు శూన్యం. కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఇరిగేషన్ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు**

గ్రామపంచాయతీ సిబ్బంది నోటీసులు జారీ చేసిన పని ఆపకుండా నడుస్తూ ఉండడంతో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి గ్రామపంచాయతీ కార్యదర్శి అధికారమున్న అక్రమ నిర్మాణం పై మౌనం ఎందుకో? అంటూ మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆమ్యామ్యాలకు ఆశపడి మౌనంగా ఉన్నారా? లేదా ఏదైనా రాజకీయ ఒత్తిడి వారిని ఆపుతుందా? అనే వాదనలు లేకపోలేదు. ఏది ఎలా ఉన్నా కనపడిన ప్రభుత్వ స్థలాన్ని చెరువులను కుంటలను అడవిని కబ్జా చేసుకుంటూ వెళ్తే భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారనుంది. దీనిపై వెంటనే అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని దాని ద్వారా అధికారులపై ఉన్న చెడు అభిప్రాయాన్ని ప్రజల నుంచి దూరం చేసి మరొకరికి అవకాశం లేకుండా చెరువు,కుంటలను కాపాడాలని మల్యాల మండల ప్రజలు ఉన్నత అధికారులను కోరుతున్నారు.

# మహిళలను ఆర్థికంగా స్వతంత్రులుగా మార్చడంలో అలీప్ సంస్థ సహాయం

**ఎండపల్లి, మార్చి 31,ప్రజా జ్యోతి**

మండలంలోని రాజారాంపల్లి మహిళా సంక్షేమ సంఘం భవనంలో మహిళలకు అలీప్ సహకారం తో మార్గదర్శకత్వం వహించడం, సొంత వ్యాపారం స్థాపించడంలో, మహిళలకు శిక్షణ ఇవ్వడం కోసం అలీప్ ప్రతినిధుల ప్రోత్సాహం తో గ్రామ సర్పంచ్ సంగ రమేష్,ఉప సర్పంచ్ మెరుగు జానీ, సమక్షంలో మహిళలకు మంగళవారం రోజున 15 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్యూనర్ ఆఫ్ ఇండియా) మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి శిక్షణ ఇవ్వడానికి వారికి మద్దతు ఇవ్వడానికి స్థాపించబడిన లాభాపెక్ష లేని సంస్థ,అని మహిళలకు



శిక్షణ ఇవ్వడం మాగదర్శకత్వం వహించడం సొంత వ్యాపార స్థాపించడంలో లక్ష్యం దిశగా సహాయపడుతుందని, మహిళా పారిశ్రామికవేత్తలకు రుణ సదుపాయం , శిక్షణ,మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని, మహిళలను ఆర్థికంగా స్వతంత్రులుగా మార్చడంలో ఏంఎస్ ఎంఈ సమన్వయంతో సంస్థ అన్ని విధాలుగా మహిళలకు అండగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో అలీప్ అధ్యక్షురాలు, రమాదేవి, ప్రాజెక్టు అధికారి, కాసిం, సమన్వయకులు వంశీ, ఏంఎస్ ఎంఈ కౌన్సిలర్ విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్, ఉప సర్పంచ్ మెరుగు జానీ,మహిళా సంఘాల ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు,

# అకాల గాలివాన తాకిడికి రైతుకు నష్టం

**నేలరాలిన మామిడి, నేలకొరిగిన వరి,**

**నాశనమైన మొక్కజొన్న పంటలు**

**రాయికల్, మార్చి 31 (ప్రజా జ్యోతి)**

అకాల గాలివాన రైతులను తీవ్రంగా కుదిపేసింది. ఒక్కసారిగా విరుచుకుపడిన గాలులు, వర్షాలు పండుగలా నిలిచిన పంటలను పాడుచేశాయి. పండ్లతో నిండిన మామిడి తోటలు నేలమట్టమయ్యాయి. చెట్లపై ఉన్న పండ్లు నేలరాలడంతో రైతుల ఆశలు చెదిరిపోయాయి.

ఇదే సమయంలో వరి పంటలు గాలివానకు తట్టుకోలేక నేలకొరిగాయి. కోతకు సిద్ధంగా ఉన్న పొలాల్లో వరి కూలిపోవడంతో రైతులకు భారీ నష్టం వాటిల్లింది. అలాగే మొక్కజొన్న పంట కూడా తీవ్రంగా దెబ్బతింది. గాలుల దెబ్బకు మక్క కంకులు విరిగి నేలపాలయ్యాయి.

పంటలు నాశనమవడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పులు చేసి సాగు చేసిన రైతులు ఇప్పుడు ఆందోళనలో మునిగిపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

వ్యవసాయ అధికారులు నష్టాలను అంచనా వేసేందుకు రంగంలోకి దిగారు. అయితే తక్షణ సహాయం అందించకపోతే రైతుల పరిస్థితి మరింత విషమించవచ్చని



నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అకాల వాతావరణ మార్పులు రైతు జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసింది.

# నానో ఎరువులు, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**కొడిమ్యాల, మార్చి 31,(ప్రజాజ్యోతి):**

మండలంలోని కొడిమ్యాల,పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేంద్ర మోహన్ నానో యూరియా, నానో డిఏపీ వినియోగం, ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతపై వీడియో కాన్ఫరెన్స్ లో రైతులకు సూచనలు చేశారు.అనంతరం శాస్త్రవేత్తలు ప్రకృతి వ్యవసాయం పద్ధతులు, మామిడి తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి, ఏఈవోలు రాజేష్, శ్రీలత, గ్రీష్మ, తేజస్విని పాల్గొన్నారు.

# శానబండ లో పౌర హక్కుల దినోత్సవం,



**ఎండపల్లి, మార్చి 31, ప్రజా జ్యోతి ,**

మండలం లోని శానబండ గ్రామంలో మంగళవారం మండల అధికారులు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,సమాజంలో కుల వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామంలోని పలు సమస్యలను గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకురావడంతో వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అందరినీ సమానంగా గౌరవిస్తామని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పరిశీలకులు,అన్వేష్, పలు శాఖల అధికారులు,గ్రామ సర్పంచ్, గాదం భాస్కర్,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అకాల వర్షం బీభత్సం.. మన్నెగూడెంలో వరి, నువ్వుల పంటలకు భారీ నష్టం

**భీమారం మార్చి 31 ప్రజా జ్యోతి**



భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో అకాల వర్షాల కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.చేతికి అందిన వరి, నువ్వుల పంటలు నేల పాలవడంతో పాటు మామిడి కాయలు రాలిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై భీమారం ఏవో కీర్తి కుమారి, క్లస్టర్ ఏఈఓ సురేందర్ నాయక్ పంట పొలాలను పరిశీలించారు.నష్టంపై ప్రభుత్వానికి నివేదిక పంపించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని వారు రైతులకు భరోసా ఇచ్చారు.ఈ పరిశీలన కార్యక్రమంలో వల్లంపల్లి సోసైటీ మాజీ ఉపాధ్యక్షులు గోపిడి మహిపాల్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజారెడ్డి, జలంధర్ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అనూప్ రావును సన్మానించిన బిజెపి నాయకులు



**కోరుట్ల మార్చి 31 ప్రజాజ్యోతి**

రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన సందర్భంగా డాక్టర్ అనూప్ రావును కోరుట్ల నియోజకవర్గ బిజెపి నాయకులు బుధవారం ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు తిరుమల వాసు, రుద్ర సుజాత, కలాల రాధ సాయిచందు, గూగులోతు శ్రీకాంత్, కోరుట్ల మండల అధ్యక్షుడు పంచరీ విజయ్, కోరుట్ల టౌన్ సెక్రెటరీ రాజేందర్, సాగర్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ లింగారెడ్డి, సుధవేణి మహేష్, గిన్నెల శ్రీకాంత్, బేక్కం అశోక్, మ్యాకల గణేష్, తులసి కృష్ణ, మాడవేణి నరేష్, పెండెం గణేష్, రాగంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అనూప్ రావును సన్మానించిన బిజెపి నాయకులు

**కోరుట్ల మార్చి 31 ప్రజాజ్యోతి**

రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన సందర్భంగా డాక్టర్ అనూప్ రావును కోరుట్ల నియోజకవర్గ బిజెపి నాయకులు బుధవారం ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు తిరుమల వాసు, రుద్ర సుజాత, కలాల రాధ సాయిచందు, గూగులోతు శ్రీకాంత్, కోరుట్ల మండల అధ్యక్షుడు పంచరీ విజయ్, కోరుట్ల టౌన్ సెక్రెటరీ రాజేందర్, సాగర్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ లింగారెడ్డి, సుధవేణి మహేష్, గిన్నెల శ్రీకాంత్, బేక్కం అశోక్, మ్యాకల గణేష్, తులసి కృష్ణ, మాడవేణి నరేష్, పెండెం గణేష్, రాగంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వాములకు అన్నప్రసాదం నిర్వహించిన మాజీ సర్పంచ్ రాజా గౌడ్

**మేడిపల్లి మార్చి 31 ప్రజా జ్యోతి**

మేడిపల్లి మండలంలోని ఆంజనేయ స్వామి భక్తులకు మాజీ సర్పంచ్ రాజా గౌడ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. మాజీ సర్పంచ్ రాజా గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామానికి శాంతి సౌభాగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊరుమడ్ల నర్సయ్య, బొంగోని సుల్తాన్, పోతు గణేష్, బొద్దుల కృష్ణ, లాజర్, శ్రీపతి దామోదర్, ఆంజనేయ భక్తులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు :ఎస్సై సుధీర్ రావు





**రాయికల్, మార్చి 31 (ప్రజా జ్యోతి)**

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని రాయికల్ సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీసు సుధీర్ రావు పేర్కొన్నారు. మంగళ వారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో డ్రంకన్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ

**సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయి, వాహన ప్రమాదాలు జరిగి హాస్పిటల్ ఖర్చులు అధిక భారంగా మారుతున్నాయి అని, విలువైన ప్రాణాలు పోతున్నాయని, అందరు జాగ్రత్తగా వాహనాలు నడుపాలని సూచించారు.

యువత మాదక ద్రవ్యాలకు, మద్యానికి దూరంగా ఉండాలి అని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అర్జున్, సుమన్

కురుసం తిరుపతి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

### స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు దంపతులు...

**కొనరావుపేట, మార్చి. 31(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో ని సీతారామచంద్రస్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు దంపతులు స్వామివారికి భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ ప్రాంగణము భక్తులతో కళకళలాడింది .చిన్న జీయర్ స్వామి ప్రతిష్ఠించిన ఈ ఆలయంలో ఈరోజు స్వామివారి కల్యాణ మహోత్సవం కనుల



పండువగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

# పేదల ఆసరాగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి

### -- ఆధునిక శస్త్రచికిత్సల్లో విజయం

**పెద్దపల్లి, మార్చి 31( ప్రజాజ్యోతి )**

పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆదర్శంగా నిలుస్తోంది. ఆధునిక పద్ధతుల్లో పలు శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. జమ్మికుంట మండలానికి చెందిన 50 ఏళ్ల మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి చేరుకోగా, వైద్యులు పరీక్షలు నిర్వహించి గర్భాశయంలో గడ్డ ఉన్నట్లు గుర్తించారు. అలాగే చికురాయి గ్రామానికి చెందిన 42 ఏళ్ల మహిళ తీవ్రమైన రక్తస్రావంతో ఆసుపత్రిలో చేరగా, ఇద్దరికీ నిపుణులైన వైద్య బృందం ఆధునిక పద్ధతిలో హిస్టరెక్టమీ (గర్భాశయ తొలగింపు) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఇదే సమయంలో, ఓదెలకు చెందిన 32 ఏళ్ల మహిళ మరియు నిమ్మనపల్లి గ్రామానికి చెందిన 55 ఏళ్ల మహిళలు గాల్ బ్లాడర్ సమస్యలతో ఆసుపత్రికి చేరుకున్నారు. వీరిద్దరికీ లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించగా, ఒకరికి టుబెక్టమీ కూడా చేపట్టారు.

ఈ శస్త్రచికిత్సల్లో లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, గైనకాలజిస్టులు డాక్టర్ అనసూయ, డాక్టర్ మీరాజ్, డాక్టర్ రవళిక, అనస్తీషియా నిపుణులు డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని పాల్గొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ పర్యవేక్షణలో ఈ శస్త్రచికిత్సలు నిర్వహించబడ్డాయి.



వైద్య బృందం, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని సూపరింటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు.

ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం, 2డి ఎకో సేవలు, లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా, ఆసుపత్రిలో అన్ని సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. సానిటేషన్, వాష్‌రూమ్ నిర్వహణ లేదా ఇతర సేవల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లేదా సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్‌లో కూడా నమోదు చేయవచ్చని తెలిపారు.



